# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
# సూర్య



♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

బుధవారం 13 మార్చి 2024 , పేజీలు 8


## అన్ని ఏర్పాట్లతో సిద్దంగా ఉండాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**



**మంచిర్యాల ప్రతినిధి,మార్చి12, సూర్య మేజర్ న్యూస్**

రానున్న పార్లమెంట్ ఎన్నికలను రాష్ట్రంలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లతో సిద్దంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి అదనపు ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు–కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, ఎన్నికల అధికారులతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లతో సిద్దంగా ఉండాలని తెలిపారు. తరువాయి 2లో



## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అంత సిద్ధం చేయాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

**ఆదిలాబాద్ మార్చ్ 12 సూర్య మేజర్ న్యూస్**



రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు జిల్లా కలెక్టర్లు అన్ని ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.మంగళవారం ఆయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఓటరు జాబితాపై వచ్చిన అన్ని ఫిర్యాదులను విచారణ జరిపి ఎలాంటి తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ముద్రణకు ప్రింటింగ్ ప్రెస్ ను ముందే గుర్తించాలని, పార్లమెంటు ఎన్నికల్లో హోమ్ ఓటింగ్ ప్రక్రియ సక్రమ నిర్వహణకు సరైన ప్రణాళిక ముందు నుంచి సిద్ధం చేసుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి తప్పులు చేయవద్దన్నారు. తరువాయి 2లో



## వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

**- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 12 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

వచ్చే పార్లమెంట్ ఎన్నికల కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి అదనపు ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు–కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.



ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం జిల్లాలో పూర్తిస్థాయి బందోబస్తు, నిఘా ఏర్పాట్లు చేయాలని, అధికారులు, సిబ్బంది నియామకం, చెక్ పోస్టుల ఏర్పాటు, ప్రత్యేక బృందాల నియామకం ఇతరత్రా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు.జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ ఆర్ డి ఓ లు లోకేశ్వర్ రావు, కాసబోయిన సురేష్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కొరకు పోలింగ్ విధులు కేటాయించేందుకు గాను ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర ప్రిసైడింగ్ అధికారుల వివరాలు సేకరించి ఎన్. ఐ. సి. పోర్టల్ లో నమోదు చేయడం జరిగిందని, సిబ్బంది ఓటరు గుర్తింపు కార్డు, శాసనసభ నియోజకవర్గం, చిరునామా, పోలింగ్ కేంద్రం, పార్ట్, సీరియల్ నెంబర్ల వివరాలు సేకరించి నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా విధులు నిర్వహించే అధికారులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఏర్పాట్లు చేయడంతో పాటు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రాండమైజేషన్ పూర్తి చేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, సెక్టోరల్ అధికారుల నియామక ప్రక్రియ పూర్తి చేసి వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఫ్లయింగ్ సర్వేయలెన్స్, వీడియో సర్వేయలెన్స్, స్టాటిక్ సర్వేయలెన్స్ బృందాలను ఏర్పాటు చేసి వారితోపాటు వీడియోగ్రాఫర్లకు శిక్షణ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, వ్యయ పరిశీలకులను నియమించి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కార్యక్రమం వెలువడిన వెంటనే కంట్రోల్ రూమ్, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని, జిల్లాలోని 2 శాసనసభ నియోజకవర్గాలలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహాయక పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ తహసిల్దార్ శ్రీనివాస్ రావు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జోరుగా అక్రమ ఇసుక రవాణా

**- ప్రకృతి సంపదను కొల్లగొడుతున్న ఇసుక సురులు**

**- రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక దోపిడి**

**- అధికారులు ఏం చేస్తున్నారంటూ..? ప్రజల విమర్శలు**

**సారంగాపూర్ మార్చ్ 12 సూర్య మేజర్ న్యూస్**

మండలంలో అక్రమ ఇసుక రవాణాకు అడ్డు అదుపు లేకుండాపోయింది.మండలంలో స్వర్ణ వాగు పరివాహ ప్రాంతాలైన ఆలూరు.గ్రామ శివారులో రాజ రాజేశ్వర ఆలయ సమీపంలో స్వర్ణ వాగును ప్రత్యేక యంత్రం ద్వారా అదే గ్రామానికి చెందిన ఇసుకాసురులు ఇసుక మాఫియాకు శ్రీకారం చుట్టారు.ఇసుక దందాకు అక్రమార్కులు రాత్రింబవళ్ళు తేడ లేకుండా తమ కళ్ల ముందు నుండే ట్రాక్టర్లు తరలి వెళ్తున్న పట్టుకునే నాధుడు లేదు రెవెన్యూ, పోలీస్ అధికారులు సైతం అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారని వాగు పరిసర ప్రాంతాల ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. గత కొన్ని రోజులు నుండి అక్రమార్కులు ట్రాక్టర్లు సహాయంతోవాగులలోనిఇసుకనుఅక్రమంగా ఆలూరు,చించొలి(బి), నిర్మల్ పట్టణానికి తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ అక్రమార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారు.అక్రమంగా తరలిస్తున్న వాహనాలకు నంబర్ ప్లేట్లు తీసివేసి ట్రాక్టర్లలో ఇసుక అక్రమ రవాణా చేయడం కొసమెరుపు.సంబంధిత అధికారులు ఏమి చేస్తున్నరని పలువురువాపోతున్నారు.ఇప్పటికైె అక్రమంగా తరలిస్తున్న ఇసుక మాఫియా పై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



సూర్య
బుధవారం 13 మార్చి 2024

# అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

## - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

( మొదటి పేజీ తరువాయి )



18-19 సం.ల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో వివరాలు నమోదు చేసుకునే విధంగా చూడాలని, మహిళలు, దివ్యాంగులు, పి.వి.టి.జి.లు, ట్రాన్స్ జెండర్లు, సెక్స్ వర్కర్లు అర్హత గల ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో భాగంగా ప్రాంతాలు, పేరు మార్పులతో పాటు సహాయ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటరు జాబితాలో చనిపోయిన వారి వివరాల తొలగింపు, చిరునామా మారిన వారి వివరాల సవరణ,ఓటరు జాబితాలో మార్క్ చేయబడిన వారి వివరాల పరిశీలన, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సలహాలు,సూచనలు స్వీకరించాలని తెలిపారు. ఎన్నికలలో పోలింగ్ రోజున 18 సం.లు వయస్సు నిండి ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్,అవగాహన కార్యక్రమాలు, సోషల్ మీడియా,ప్రత్యేక ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయాలని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా విధులు కేటాయించే అధికారులు, సిబ్బంది వివరాల సేకరణ, ఎన్నికల అధికారులు, సిబ్బందికి శిక్షణ, పోస్టల్ బ్యాలెట్ ఇతర అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల కార్యచరణ విడుదల అనంతరం ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం జిల్లాలో పూర్తిస్థాయి బందోబస్తు, నిఘా ఏర్పాట్లు చేయాలని, చెక్ పోస్టుల ఏర్పాటు, ప్రత్యేక బృందాల నియామకం ఇతరత్రా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కొరకు పోలింగ్ విధులు కేటాయించేందుకు గాను అధికారులు, సిబ్బంది సంబంధిత ఓటరు గుర్తింపు కార్డు, శాసనసభ నియోజకవర్గం, చిరునామా, పోలింగ్ కేంద్రం, పార్ట్, సీరియల్ నెంబర్ల వివరాలు సేకరించి ఎన్.ఐ.సి. పోర్టల్లో నమోదు, ఎన్నికల నిర్వహణలో భాగంగా విధులు నిర్వహించే అధికారులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఏర్పాట్లు చేయడంతో పాటు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అవసరమైన ఏర్పాట్లు చేయడంతో పాటు సెక్టోరల్ అధికారుల నియామక ప్రక్రియ-శిక్షణ,ఫ్లయింగ్ సర్వేయలెన్స్, వీడియో సర్వేయలెన్స్, స్టాటిక్ సర్వేయలెన్స్, వీడియో విజువల్, అకౌంటింగ్ బృందాల ఏర్పాటు, వ్యయ పరిశీలకుల నియామకంతో పాటు శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 18-19 సం.ల మధ్య 17 వేల 89 మంది, 20-29 సం.ల మధ్య 1 లక్షా 33 వేల 528 మంది, దివ్యాంగులు 10 వేల 297 మంది, వృద్ధులు 7 వేల 971 మంది, ట్రాన్స్ జెండర్లు 45 మంది, పి.వి.టి.జి.లు 904 మంది, సెక్స్ వర్కర్లు 2 వేల 171 మంది ఉన్నారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల నిర్వహణ కొరకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములు,ఎల్.ఎ.,ఆర్తిఆర్ ప్రత్యేక ఉప పాలనాధికారి డి.చంద్రకళ,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, ఎన్నికల తహశిల్దార్ శ్రీనివాస్, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరుల పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అంత సిద్ధం చేయాలి

## - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

( మొదటి పేజీ తరువాయి )

పోలింగ్ రోజు రికార్డింగ్ కోసం సరైన వెబ్ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అంతేకాక ఎన్నికల నోటిఫికేషన్ వేలువడినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లో బాగంగా అవసరమైన వీడియో సర్వేలెన్సు, వీడియో వీక్షణ తదితర పనుల కోసం అవసరమైన కెమెరాలను ముందే సిద్ధం చేసుకోవాలని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు స్పందించి ఎన్నికల సంఘానికి పంపించే బాధ్యతను జిల్లా కలెక్టర్లు




స్వయంగా పర్యవేక్షించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మోడల్ పోలింగ్ కేంద్రాలను బాగా తీర్చిదిద్దారని, అదేవిధంగా పార్లమెంటు ఎన్నికలలో సైతం మంచి మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఇందుకు ముందే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, మోడల్ పోలింగ్ కేంద్రాలపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఆర్ ఓ కార్యాలయంతో పాటు, జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో కమ్యూనికేషన్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన సమాచారాన్ని ఈనెల 13 లోగా పంపించాలని, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది డేటా అప్డేషన్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు.అడిషనల్ సీఈవో లోకేష్ , సర్ఫరాజ్ అహ్మద్ లు మాట్లాడుతూ ఓటరు జాబితా, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ స్టేషన్లో మౌలిక సదుపాయాలు, వివిధ రకాల నోడల్ టీములకు ఇచ్చే శిక్షణ కార్యక్రమాలు ,ఎన్నికల వెలువడిన తర్వాత ప్రతిరోజు సమర్పించే నివేదికలు, పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే మీడియా సమావేశం, పొలిటికల్ పార్టీల కు సమాచారం, డీ ఫేస్ మెంట్ ,అనుమతులు, ఫిర్యాదుల పరిష్కారం ,ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, సెక్టోరల్ అధికారుల నియామకం, హోమ్ ఓటింగ్, నామినేషన్ల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ,తదితర అంశాలపై వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి ట్రైనీ కలెక్టర్ వికాస్ మెహతో. సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి రైల్వేస్టేషన్‌లో వన్ స్టేషన్ వన్ ప్రోడక్ట్ స్టాల్ ప్రారంభోత్సవం

**బెల్లంపల్లి, మార్చి 12, సూర్య మేజర్ న్యూస్:**

భారత ప్రధాని నరేంద్ర మోడీ వివిధ రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం మరియు జాతికి అంకితం చేయడం మరియు బెల్లంపల్లి రైల్వే స్టేషన్ లో వన్ స్టేషన్ వన్ ప్రోడక్ట్ స్టాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిజెపి పట్టణ అధ్యక్షులు కోడి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణలో రైలు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి భారతీయ రైల్వే కట్టుబడి ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో రైలు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి అనేక రైల్వే ప్రాజెక్టులు చేపట్టబడుతున్నాయి. ఈ ఏడాది బడ్జెట్‌లో తెలంగాణకు రికార్డు స్థాయిలో రూ 5,071 కోట్ల కేటాయింపులు జరిగాయి. భారత ప్రధాని దాదాపు 285,000 కోట్ల విలువైన వివిధ రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన/ దేశానికి అంకితం చేస్తారని మరియు 12 మార్చి 2024న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనేక రైళ్లను ఫ్లాగ్-ఆఫ్ చేస్తారని తెలుసుకోవడం సంతోషాన్నిస్తుంది అని అందులో భాగంగా, 55 వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్ స్టాల్స్, 3 పిఎం గతి శక్తి కార్గో టెర్మినల్స్, 4 గూడ్స్ షెడ్‌లు, 1 పిఎం జన ఔషధి కేంద్రం, 2 రైల్ కోచ్ రెస్టారెంట్‌లు, 2 కాజీపేట - బల్హార్షా, అలాగే కాజీపేట విజయవాడ థర్డ్ లైన్ మరియు తెలంగాణ రాష్ట్రంలో 2వ సికింద్రాబాద్, విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును చేపట్టనున్నారని తెలంగాణ నుంచి నిర్వహించబడుతున్న ఇది 4వ వందేభారత్ ఇది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఈఈ/టి ఆర్ డి ముఖేష్, సి.టి.ఐ రాజు, సి ఎస్ ఆర్ కేశవ రావు, సి ఎస్ ఆర్ హరిత, సి సి టి సి మోహిత్, బిజెపి బీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు బాసబోయిన యుగేందర్, ఉపాధ్యక్షులు జీదుల రాములు మరియు రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# అవినీతి ఆరోపణలు ఉన్న
# మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దు

**లక్ష్మణ చాంద మార్చి 12,సూర్య మేజర్ న్యూస్,**

అవినీతి ఆరోపణలు కలిగి ఉన్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దని మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు గల తెలంగాణ తల్లి విగ్ర హం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నిరాహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతు 2023 డిసెంబర్ నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అవినీతికి వ్యతిరేకంగా ఎన్నికలు జరిగాయని తెలంగాణ రాష్ట్రంలో టీపీసీసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడింది. ఎంపీ ఎన్నికలు రాబోతున్న తరుణంలో బీఆర్ఎస్ మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇట్టి అవినీతికి పాల్పడిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దని, పిసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావుకు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విన్నపం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అట్ల రాంరెడ్డి, ప్రతాపరెడ్డి, నారా గౌడ్, ఓడ్నాల రాజేశ్వర్, ఈ టల శ్రీనివాస్, అట్ల చిన్న రాంరెడ్డి, అట్ల రవీందర్ రెడ్డి, నాగేష్, నరేష్ రెడ్డి, రవి, శేఖర్, ప్రభాకర్, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో మంచి లక్ష్యంతో చదవాలి





**ఖానాపూర్,మార్చి12,సూర్య మేజర్ న్యూస్**

నియోజక వర్గంలలోని కడెం మండలం లింగపూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కుర్ర గంగాధర్ యాదవ్ విద్యార్థులు క్రమశిక్షణతో, మంచి లక్ష్యంతో చదవలని విద్యార్థులతో అన్నాడు. గ్రామంలోని ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను కుర్ర గంగాధర్ దజ్జు యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను, వాటర్ బాటిల్స్, కంపాస్ బాక్సులు, పెన్నులు, స్కెచ్ పెన్నులను తన తాత కుర్ర శివయ్య పేరు మీద వితరణ చేశమని అన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని, జీవితంలో ఒక లక్ష్యం ఎర్పర్చుకొని దాన్ని చేరేందుకు ప్రయత్నించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం పాఠశాల సిబ్బంది గంగాధర్ యాదవ్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బచ్చు వేంకట రమణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూచనపల్లి శ్రీనివాస్,లింగాపూర్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బొమ్మిడి మహేశ్వర్, ఫీల్డ్ అసిస్టెంట్ జెట్టి రాజు, ఉపాధ్యాయులు ప్రణయశీల, కావ్య, గంగారం యువజన సంఘ నాయకులు ఉప్పులూటి నరేష్, గంగన్న చారి, గుండ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన మాదిగ జేఏసీ నాయకులు



**అదిలాబాద్,మార్చి12,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా పాలనాధికారి రాజార్షిని మాదిగ జేఏసీ జిల్లా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి అంబేద్కర్ చిత్రపటం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు,మల్యాల మనోజ్ మాదిగ, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మోతె బారికరావు. రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర ఉపాధ్యక్షులు నక్క రాందాస్ మాదిగ.జిల్లా కోశాధికారి లింగంపల్లి ప్రసన్నకుమార్.. జిల్లా ఉపాధ్యక్షులు కత్తి గంగాధర్ మాదిగ.జిల్లా నాయకులు చొప్పదండి భూమన్న.. బట్టు మహేందర్ మాదిగ తదితరులు పాల్గొనడం జరిగింది.

## మున్సిపల్ పరిశుభ్రతే మన లక్ష్యం
## మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్య నారాయణ



**ఖానాపూర్ ,మార్చి12, సూర్య మేజర్ న్యూస్:**

ఖానాపూర్ పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికుల హాజరు పట్టికను పరిశీలించిన మంగళ వారం రోజున ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు మరియు మున్సిపాలిటీ సిబ్బంది విధులకు హాజరై, విధులను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. పట్టణ పరిశుభ్రతే మన లక్ష్యం అని అన్నారు. పట్టణంలో చాలా సమస్యలు ఉన్నాయని ,తడి చెత్త ,పొడి చెత్త ఆటోలను నడిపే డ్రైవర్లు మరియు సిబ్బంది 12 వార్డులలో ప్రతి ఒక్క ఇంటి ముందు వాహనాలను ఆపి చెత్తను సేకరించాలని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాయకులు షబ్బీర్ పాషా , మున్సిపాలిటీ అధికారులు మానాల శంకర్ , మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభకు తరలివెళ్లిన ఖానాపూర్ మహిళలు

**ఖానాపూర్ ,మార్చి12, సూర్య మేజర్ న్యూస్:**

ఖానాపూర్ పట్టణం నుండి సికింద్రాబాద్ లో మంగళ వారం రోజున లక్ష మంది మహిళలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించే భారీ బహిరంగ సభకు ఖానాపూర్ పట్టణ మహిళలు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు బయలుదేరే బస్సును ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు జెండా ఊపి బస్సును ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష మంది మహిళలతో భారీ బహిరంగ సభకు ఖానాపూర్ పట్టణం నుండి మహిళలు భారీగా తరలి వెళ్లారని, మంగళ వారం రోజున సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ వేదికగా జరిగే సభలో స్వయం సహాయక మహిళలకు వడ్డీ లేని రుణాలకు ముఖ్యమంత్రి స్వీకారం చుట్టబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, మెప్మా సిబ్బంది, స్ట్రీట్ వెండర్స్ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక డంపింగుల పై అధికారుల కొరడా

**నర్సాపూర్ -జి మార్చి 12 ,సూర్య మేజర్ న్యూస్**

నర్సాపూర్ జి మండలకేంద్రంలోని అర్లి కే గ్రామ శివారులో గల సుద్దవాగులోనుండి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్టు సమాచారం మేరకు అధికారులు వెంటనే అప్రమత్తమై ఇసుక బకాసురులు దంపింగ్ చేసిన స్థావారాలపై మండల తహసీల్దార్ శ్రీనివాస్ స్థానిక ఎస్ ఐ హన్మాండ్లు పోలీస్ సిబ్బందితో కలిసి నిలువచేసి ఇసుక ను సిజ్ చేశారు. అనంతరం తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక చుట్టూ మార్కింగ్ చేశామని తెలిపారు. సీజ్ చేసిన ఇసుక సుమారు వెయ్యి మెట్రిక్ టన్నులు ఉంటుందని, ఇసుకను మైనింగ్ అధికారులకు స్వాధీనపర్చుతామని తెలిపారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణా చేసే వారి సమాచారం అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# కుటుంబాన్ని పోషిస్తున్న బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి

**- బీఏ మొదటి సంవత్సరం చదువుతూనే బ్యాంకులో ఆర్వోగా ఉద్యోగం - హర్షం వ్యక్తం చేసి అభినందించిన ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎస్ ప్రవీణ్ కుమార్**

**బెల్లంపల్లి, మార్చి 12, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ మీడియం చదువుతున్న బూరగడ్డ అజయ్ కుమార్ కడు దీన కుటుంబంలో పేదరికంలో పుట్టిన వ్యక్తి. ఇతని తండ్రి బూరగడ్డ పున్నం గౌడ్ గీత కార్మికుడు. అతి కష్టం మీద రోజుకు 500 రూపాయలు సంపాదిస్తూ కుటుంబాన్ని ముందుకు సాగిస్తున్నాడు. తల్లి రాజమణి నిరక్షరాస్యురాలు. ఇంటి వద్ద ఉంటుంది. పున్నం గౌడ్ రాజమణి దంపతులకు ఇద్దరు కుమారులు చిన్న కుమారుడైన అజయ్ కుమార్ పేదరికంలో ఉన్న కుటుంబానికి ఆసరాగా నిలవాలనుకున్నాడు. ఇటువంటి ఆర్థిక సంక్షోభంలో డిగ్రీ విద్య అభ్యసిస్తున్న అజయ్ కుమార్ ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ఉద్యోగాన్ని సంపాదించే క్రమంలో 'బంధన్ బ్యాంక్' నిర్వహించిన ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయి ఆ బ్యాంకులో ఆర్వో గా ఎంపిక అయ్యారు. ప్రస్తుతం ఇతని జీతభత్యం నెలకు 15000 రూపాయాలు తక్కువ జీతం అయినను కుటుంబాన్ని పోషించుటకు దానిని అంగీకరించి ఒక వైపు కళాశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ తన యొక్క బ్యాంకు ఉద్యోగాన్ని నిర్ణయించిన సమయంలో శిరసావహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. అజయ్ కుమార్ ప్రతి విద్యార్థికి ఒక స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. ఇటువంటి విద్యార్థులు కళాశాలకు ఒక బలంగా, ఒక అమూల్యమైన సాధనంగా పనికొస్తారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్ పత్రికా ముఖంగా తెలియజేశారు. ఇటువంటి విద్యార్థులు చిన్నగా ప్రారంభించినను రాబోవు దినాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, పదిమందికి ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. ఇటువంటి విద్యార్థులను కన్న తల్లిదండ్రులు ధన్యజీవులని, వారికి కళాశాల తరపున విద్యార్థుల తరపున సిబ్బంది తరపున ప్రిన్సిపల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.



# విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు నాణ్యమైన భోజనం అందించాలి. జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్ మార్చ్ 12 సూర్య మేజర్ న్యూస్**

గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు నాణ్యమైన భోజన వసతులు కల్పించాలని. జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశ



మందిరంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ఆశ్రమ పాఠశాలలు , గురుకులాల లోని విద్యార్థుల ఆరోగ్యం, త్రాగునీటి వసతి, బియ్యం, ఇతర ఆహార పదార్థాల నాణ్యత పై జిల్లాలోని అన్ని ఆశ్రమ పాఠశాలల , గురుకులాల ప్రధానోపాధ్యాయులు వసతి గృహ సంక్షేమ అధికారులతో జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ ఖుష్బూ, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో గల అన్ని ఐటిడిఏ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో గురుకుల పాఠశాలలో కావలసిన అవసరమైన మౌలిక సదుపాయాల పై. ప్రతి స్కూల్ కి సంబందించిన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాగునీటిని, మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేయాలని, ఆర్వో ప్లాంట్స్ రిపేర్స్ ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలని, ఎక్కడా కూడా ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.అలాగే విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు విద్యార్థుల ఆరోగ్యం పై ఆరా తీయాలని, ప్రతీ గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు పాఠశాలలు సందర్శించి పరిశీల చేయాలని కోరారు. అనారోగ్యం, ఎనీమియా తో బాధపడుతున్న వారిని గుర్తించి వైద్యం అందించాలని అన్నారు. ప్రతీ మొదటి గురువారం ఒక స్కూల్ పర్యటించి మినిమం విద్యార్థులను పరీక్షించి మిగిలిన విద్యార్థులను మరుసటి గురువారం పరీక్షించాలని తెలిపారు. షెడ్యూల్ తయారు చేసుకొని ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలని ఆదేశించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కేంద్రాలు ప్రతీ మంగళవారం క్యాంపులు నిర్వహించి ఆరోగ్య కార్డులు అందించాలని అన్నారు.అలాగే ఆహార విషయం లో ప్రత్యేక శ్రద్ధ వహించి నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, సివిల్ సప్లై ద్వారా సరఫరా చేస్తున్న ఫ్యూరిఫైడ్ బలవర్ధకమైన బియ్యాన్ని వృధా కాకుండా పదిహేను నిమిషాలు బియ్యం నానబెట్టడం వల్ల పైన తేలుతున్న బియ్యం కలిసి పోతాయని దీనివల్ల మంచి పోషకాలు అందుతాయని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సివిల్ సప్లై శాఖ నుండి స్కూల్ లో శిక్షణ ఇవ్వాలని ఇందులో అందరూ పాల్గొనేలా చూడాలనీ అన్నారు.ప్రతీ హాస్టల్ లో త్రాగునీరు, ఆరోగ్యం, ఆహార విషయం లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని నాణ్యమైన సరుకులు అందించాలని తెలిపారు.పెండింగ్ పనులు మరమ్మత్తులు లాంటివి ఏమైన ఉంటె ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా సర్వ సభ్య సమావేశం

**వాంకిడి,మార్చి 12,సూర్య మేజర్ న్యూస్,**

మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపీపీ ముండె విమలాబాయి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశం సాదాసీదాగ జరిగింది. ముందుగా వ్యవసాయ శాఖ మండల అధికారి జాడె మిలింద్ కుమార్ శాఖా పరమైన నివేదికను చదివి వినిపించారు. రైతులు ప్రభుత్వం నుంచి అందే రైతు బందు, రైతు భీమా వంటి పథకాలను లబ్ది పొందాలంటే తప్పనిసరిగా



ఎన్పిసిఏ చేయించుకోవాలని అన్నారు. సభ్యులు ఈ విషయాన్ని రైతుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. నేరుగా బ్యాంకుకు వెళ్లి చేయించుకోవల్సి ఉంటుందని వివరించారు. అలాగే వ్యవసాయ విస్తరణ అధికారులతో ఈ కేవైసి చేయించుకోవాలన్నారు. మిషన్ భగీరథ ఏఈ శైలేందర్ శాఖ పరమైన నివేధికను వివరించేందుకు వేధికపైకి రాగా ఖమాన ఎంపిటీసీ హివ్రే ప్రవీణ్ కుమార్ గ్రామంలో నీటి సరఫర అస్తవ్యస్తంగా ఉందని సభ దృష్టికి తీసుకెళ్లారు. ఎన్ని ఎసమావేశాల్లో సమస్యను లేవనెత్తిన ఫలితం లేకుండ పోతుందని అన్నారు. వెంటనే గ్రామంలో పైప్ కనెక్షన్లకు నల్లాలు బిగించి నీటి సరఫర అయ్యేల చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం వివిద శాఖల అధికారులు శాఖా పరమైన నివేధికలను వివరించారు. అనంతరం ఎంపీపీ విమలబాయి, జెడ్పిటీసీ అజయ్ కుమార్ మాట్లాడుతూ అధికారులు సభ్యులు సమన్వయంతో పని చేసి మండల అభివృద్ధికి పాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పెంటు, వైస్ ఎంపీపీ రాజ్ కుమార్, ఎమ్మార్వో రోహిత్, ఎంపిడివో వి.వి వరలక్ష్మి, ఎంపివో ఖాజా నజీజుద్దిన్, డిటి శ్రావణ్ కుమార్, వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

**ఖానాపూర్,మార్చి12, సూర్య మేజర్ న్యూస్:**

ఖానాపూర్ పట్టణంలో అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ అభివృద్ధి పనులకి ఖానాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కావాలి సంతోష్ భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు , మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం సహకారంతో ఆలయంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొత్తపల్లి సురేష్, అదిదెల రాజన్న, పడాల శేకర్, అశోక్, నిమ్మగడ్డ రవి, విలాస్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అత్యధిక ఎంపీ స్థానాలు గెలిచేది బీజేపీనే

**..ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేఎల్పీ నేత**

**నిర్మల్ మార్చి 12, సూర్య మేజర్ న్యూస్**

సికింద్రాబాద్ ఇంపీరియల్ గ్రౌండ్లో జరిగిన సోషల్ మీడియా వారియర్స్ సమావేశం, బీజేపీ విజయ సంకల్ప సభ లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రాష్ట్ర బీజేపీ ముఖ్య నేతలంతా పాల్గొన్నారు.విజయ సంకల్ప సభలో బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సారి పార్లమెంట్ ఎన్నికలు అవినీతి, అక్రమాలు, స్కాంలు చేసిన కాంగ్రెస్,రాష్ట్రంలో తొమ్మిదేళ్లు దోచుకుతిన్న బీఆర్ఎస్, పదేళ్లుగా అవినీతి లేని సుస్థిర పాలన అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి మధ్య జరుగుతున్న ధర్మ యుద్ధం తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం లక్షల కోట్ల రూపాయల సాయం అందించింది రాష్ట్రంలో అత్యధిక ఎంపీ స్థానాలు గెలిపించి, ప్రధాని మోడీ కి కానుకగా ఇచ్చేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

## జిల్లా గ్రంథాలయాల సమస్యల గురించి అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం




**బెల్లంపల్లి, మార్చి 12, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఆదర్శ్ వర్ధన్ రాజు అధ్వర్యంలో మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బి.రాహుల్ కు జిల్లా గ్రంధాలయల సమస్యల గురించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. జిల్లాలోని ప్రతి గ్రంధాలయంలో గ్రూప్1, గ్రూప్2, గ్రూప్3 మరియు డీఎస్సీ అభ్యర్థుల అందరికీ పరీక్ష తేదీలు ప్రకటించిన టీఎస్పీఎస్సీ కమిషన్ కు సంబంధించిన మార్కెట్ లోకి వచ్చిన కొత్త అప్డేట్ పుస్తకాలు అభ్యర్థుల కోసం తొందరగా అందుబాటులో ఉంచాలని, గ్రంధాలయంలో పర్మినెంట్ లైబ్రేరియన్ నియమించాలని, వైఫై సదుపాయం ఏర్పాటు చేయాలని, గ్రంధాలయాలకు పరీక్షలు అయిపోయేంతవరకు సెలవు దినాలు లేకుండా చూడాలని, పోటీ పరీక్షల అభ్యర్థుల కొరకు గ్రంధాలయంలో మధ్యాహ్న భోజన వసతి కలిపించలని, గ్రంధాలయల సమయాలను ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు తెరచి ఉంచాలని వినతిపత్రంలో కోరారు.

## మాకుడి - కాగజ్ నగర్ 3వ రైల్వే లైనును ప్రారంభించిన ఎమ్మెల్యే

**కాగజ్ నగర్,12 మార్చి, సూర్యమేజర్ న్యూస్:**

పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణలో మంగళవారం వర్చువల్ మోడ్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 85 వేల కోట్ల రూపాయల రైల్వే పనులకు ప్రారంభోత్సవం,శంకుస్థాపన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని గుజరాత్ రాజధాని అహ్మదాబాద్ నుండి ప్రత్యక్ష ప్రసారం చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ 3వ రైల్వే లైను వల్ల ఎక్కువ రైళ్లు నడపడానికి, రైళ్ల హాల్ట్ లకు అవకాశం ఏర్పడిందని,సమయపాలన కూడా కచ్చితంగా నిర్వహించుకోవడానికి అవకాశం చిక్కిందని తెలిపారు.అలాగే సిర్పూర్ కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం, ఇతర రైల్వే పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రైల్వే అధికారులను ఆదేశించడం జరిగింది.నంతరం మాకుడి – సిర్పూర్ కాగజ్ నగర్ (బల్లార్ష – కాజీపేట సెక్షన్ లో అంచనా విలువ రూ. 2063 కోట్లు) మధ్య నూతనంగా నిర్మించిన రైల్వే లైనును సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు ప్రారంభోత్సవం చెయ్యడం జరిగింది. అనంతరం వన్ స్టేషన్ వన్ ప్రోడక్ట్ (ఓఎస్ఓపి) పథకం కింద సిర్పూర్ కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ కు మంజూరైన కాజు స్టాల్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఇంఛార్జి చైర్మన్ కోనేరు కృష్ణా రావు, రైల్వే ఏడీఎన్ గోపి, సీబీఎస్ ఆర్ బి.భాస్కర్, టికెట్ ట్రావెలింగ్ ఇన్స్ పెక్టర్ రవి కుమార్, పట్టణ సీఐ శంకరయ్య, ఆర్పీఎఫ్ ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్ గౌడ్తో పాటు పలువురు పాల్గొన్నారు.



# క్యాన్సర్ పైన ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి





**శ్రీరాంపూర్, మార్చ్ 12, సూర్య మేజర్ న్యూస్:**
ప్రతి ఒక్కరూ క్యాన్సర్ కు సంబంధించిన అవగాహన కలిగి ఉండాలి అని, క్యాన్సర్ మొదటి స్టేజ్‌లోనే కనుక్కుంటే నివారించడానికి అవకాశం ఉంటుంది.ప్రతి ఒక్కరికి కిడ్నీలు అత్యంత ముఖ్యమైన అవయవం కావున కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవాలి అని మంగళవారం ప్రగతి స్టేడియంలో గల సిఇఆర్ క్లబ్ లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ శ్రీరాంపూర్ ఏరియా యాజమాన్యం ఆధ్వర్యంలో డాక్టర్ పి రమేష్ బాబు అధ్యక్షతన క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు,నివారణ చర్యలకు,కిడ్నీ సంబంధిత వ్యాధి నిర్ధారణ నివారణ చర్యలకు అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది.ఈ వైద్య అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి సేవ అధ్యక్షురాలు రాధ కుమారి పాల్గొని కరపత్రాలను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి మాట్లాడుతూ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణలో శ్రీరాంపూర్ ఏరియా వైద్య అధికారులు వైద్య సిబ్బంది ఎల్లవేళలా కృషి చేస్తున్నారని, అందులో భాగంగా ఈ అవగాహన,వ్యాధి నిర్ధారణ పరీక్షల సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది అని తెలియజేశారు.అలాగే ఉద్యోగుల కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఉంటే సంస్థ అభివృద్ధి చెందుతుందని కావున ఉద్యోగులందరూ తమ తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకుంటూ ఉండాలని ఎల్లవేళలా చూసుకుంటూ మందులను వాడాలని సూచించారు.వ్యాధి నిర్ధారణ అనేది ముఖ్యమని,వ్యాధి నిర్ధారణ చేసుకుని దానికి సంబంధిత మందులను వాడాలని తెలియజేశారు.ఏ సి ఎం ఓ డాక్టర్ ఉష , జనరల్ సర్జన్ డాక్టర్ వి శ్రీకాంత్, గైనకాలజిస్ట్ డాక్టర్ జి హరిత , డాక్టర్ లోకనాథ్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ వ్యాధులకు సంబంధించిన అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా , ఎస్ఓ టు జిఎం వి పురుషోత్తమ రెడ్డి,డీజీఎమ్ పర్ పి అరవింద రావు ,డీ వై సీఎంఓ డాక్టర్ రమేష్ బాబు , బెల్లంపల్లి డీ వై సీఎంఓ డాక్టర్ శౌరి , డాక్టర్ మురళీధర్ , సీనియర్ పిఓ పి కాంతారావు, ఇతర ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిర్జాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా వీడ్కోలు,వార్షికోత్సవ కార్యక్రమాలు




**భైంసా,మార్చ్ 12,సూర్య మేజర్ న్యూస్**
భైంసా మండలం మిర్జాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పదవతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం,అలాగే పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు ఆట పాటలతో,నృత్యాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యాధర్,ఉపాధ్యాయులు కదారి దశరథ్, మల్లికార్జున్, సత్యనారాయణ, శ్రీనివాస్ ,కృష్ణా రావు, గజేందర్, సతీష్,విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటను దగ్ధం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు



**భైంసా,మార్చ్ 12,సూర్య మేజర్ న్యూస్**
భైంసా మండలం దేగాం గ్రామానికి చెందిన పొక్కం సాయినాథ్ 1.30 ఎకరంలో సాగుచేసిన మొక్కజొన్న పంటను గుర్తుతెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. సుమారుగా 30క్వింటాళ్ల వరకు పంట నష్టం జరిగినట్టు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.అంతేకాకుండా పంటకు నిప్పంటించిన వ్యక్తులను పట్టుకొని శిక్షించాలని పోలీసులను వేడుకున్నారు.గ్రామస్తులు మాట్లాడుతూ బాధితున్ని ప్రభుత్వం ఆదుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో అదనపు కౌంటర్ ఏర్పాటు చేయాలి

### -అదనపు కౌంటర్ కు కృషి చేస్తానని హామీ ఇచ్చిన చైర్పర్సన్

**బెల్లంపల్లి టౌన్, మార్చి 12 సూర్య మేజర్ న్యూస్,**
బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రంలో అదనపు కౌంటర్ ఏర్పాటుకు కృషి చేస్తామని మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సేవా కేంద్రానికి వస్తున్న వృద్ధులు, మహిళలను దృష్టిలో ఉంచుకొని వారికి ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా అదనపు కౌంటర్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందిస్తామని తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తులు పెట్టి లబ్ధి పొందని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని వారు ప్రజలను కోరారు.



## రైల్వే స్టేషన్ పోచమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నాతరి స్వామి

**బెల్లంపల్లి టౌన్, మార్చి 12 సూర్య మేజర్ న్యూస్**
రైల్వే స్టేషన్ పోచమ్మ గుడి ప్రారంభించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా, తిరుగు సంవత్సరం పురస్కరించుకొని బస్తీ వాసులు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది, బస్తీ వాసుల ఆహ్వానం మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించి దేవుని ఆశీర్వాదం తీసుకున్న కాంగ్రెస్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్, కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, కార్యక్రమంలో భాగంగా అమ్మవారి దర్శనానికి వచ్చిన బస్తీ వాసులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పోచంపల్లి హరీష్, ఎం వెంకటేష్, కాంగ్రెస్ బస్తీ ముఖ్య నాయకులు గాలి శ్రీనివాస్, ముల్కల మంగ, మహిళా నాయకురాలు డీకే లత గుడి కమిటీ కన్వీనర్ మచ్చా రమేష్ మచ్చ మారాల్ , పెద్ద సంఖ్యలో బస్తి మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



## మాదాపూర్‌లో గ్రామస్తులకు కుష్టు వ్యాధిపై అవగాహన

**సోన్, మార్చి 12 సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని మాదాపూర్ గ్రామంలో మంగళవారం గ్రామస్తులకు కుష్టు వ్యాధిపై సోన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆరోగ్య సిబ్బంది మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాదాపూర్ గ్రామంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఎల్‌సిడిసి సర్వేను ఇంటింటికి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది మాట్లాడుతూ ఎవరికైనా శరీరంపై రాగివర్ణం, గోధుమరంగు, స్పర్శలేని మచ్చలు ఉన్నాగాని, తెల్లని మచ్చలు శరీరంపై ఏర్పడితే తమ దృష్టికి తెలియజేయాలని,గృహ సందర్శనలో భాగంగా ప్రజలను అడగడం జరిగిందని, ఒకవేళ స్పర్శ లేని మచ్చలు ఉంటే కుష్టు వ్యాధి కావచ్చని, దీనిని ఎం డి టి చికిత్స ద్వారా నిర్ధారించి నయం చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ పురుషోత్తం, ఏఎన్ఎం శాంతమ్మ ఆశ కార్య కర్తలు పద్మ, దీన,రాణి గ్రామస్తులు తదితరులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.



### గురుకుల ఉద్యోగం పొందిన

## యువకునికి ఘనంగా సన్మానం

**భైంసా,మార్చ్ 12,సూర్య మేజర్ న్యూస్**
భైంసా పట్టణం పులేనగర్ కు చెందిన సాల్వే రవికుమార్ ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గురుకుల హిందీ ఉపాధ్యాయ పోస్టుకు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయనను ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు,కాలనివాసులు ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు ధర్మాజీ చందనే మాట్లాడుతూ పేదరికంను జయించి గురుకులంలో ఉద్యోగం సాధించిన యువకునికి అభినందనలు తెలిపారు.



# జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్





**మంచిర్యాల,మార్చి12, సూర్య మేజర్ న్యూస్ :**

వచ్చే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్,ఎల్.ఎ.,ఆర్ఆర్ ప్రత్యేక ఉప పాలనాధికారి డి.చంద్రకళతో కలిసి వీడియో,ఫ్లయింగ్,స్టాటిక్ సర్వేయలెన్స్ బృందాలు, వీడియో విజిలెన్స్ బృందాలు, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ.ఈ.ఎం. (ఎన్నికల ఖర్చుల పర్యవేక్షణ)లో ఖర్చుల పరిశీలకులు, సహాయ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్-స్టాటిక్ సర్వేయలెన్స్ బృందాలు, వీడియో సర్వేయలెన్స్ బృందాలు, అకౌంటింగ్ బృందం, ఎక్సైజ్ బృందం, మీడియా సర్టిఫికేషన్ %డ% మానిటరింగ్ కమిటీల ద్వారా ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో 3 కంటే ఎక్కువగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు విధులు నిర్వహించడం జరుగుతుందని, నియోజకవర్గంలో జరిగే అంశాలను తప్పనిసరిగా వీడియో రికార్డింగ్ చేయాలని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఎన్నికల సంబంధిత ఫిర్యాదులపై స్పందించాలని, మద్యం, నగదు, కానుక పంపిణీపై ప్రత్యేక నిఘా ఉంచాలని, రాజకీయ పార్టీలకు సంబంధించి ఖర్చులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో 1950 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, సి- విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి 100 నిమిషాల లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పరిధిలో 50 వేల రూపాయల కంటే అధికంగా నగదు తరలించినట్లయితే తనిఖీలలో తగిన ఆధారాలు లేనట్లయితే సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. వీడియో సర్వేయలెన్స్ బృందాలు అనుమతి కలిగిన రాజకీయ పార్టీల సమావేశాలను రికార్డు చేయాలని, సమావేశాల సంబంధిత ఖర్చులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వీడియో చిత్రీకరించే సమయంలో వాయిస్, వీడియో సంబంధిత టైటిల్, తేది, ప్రాంతం, పార్టీ వివరాలు / అభ్యర్థి పేరు పూర్తి స్థాయిలో వివరాలు నమోదు చేయాలని, వీడియో ఆధారంగా షాడో ఖర్చుల రిజిస్టర్లో వివరాలు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎం.సి.ఎం.సి. బృందం పరిధిలో దినపత్రికలు, టి.వి. ఛానళ్ళు, మొబైల్ సందేశాలు, సోషల్ నెట్వర్క్పై ప్రత్యేక దృష్టి సారించాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రచార సమయంలో తప్పనిసరిగా ఎం.సి.ఎం.సి. అనుమతి పొందాలని తెలిపారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ స్టాటిక్ సర్వేయలెన్స్ బృందాలు, వీడియో సర్వేయలెన్స్ బృందాలు, అకౌంటింగ్ బృందం, ఎక్సైజ్ బృందాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**- కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**నిర్మల్ ప్రతినిధి,మార్చి 12, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పట్టణ, మండల, గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ స్థలాలు, చెరువు శిఖం భూముల రక్షణకు తీసుకుంటున్న చర్యలపై ఆయన సంబంధిత శాఖల అధికారులతో



సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు, ప్రాజెక్టు ల కాలువలు, చెరువుల శిఖం భూములు సరిహద్దులను గుర్తించి ఆక్రమణకు గురికాకుండా రక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థలాలు, శిఖం భూముల అక్రమణదారులపై కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం శాఖల వారీగా భూములు, స్థలాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నాకళ్యాణి, కలెక్టరేట్ పర్యవేక్షకులు అతికొద్దీన్, రెవెన్యూ, పోలీస్, నీటిపారుదల శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**... జిల్లా మైనింగ్ అధికారి క్రాంతి కుమార్**



**సారంగాపూర్ మార్చ్ 12 సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్,అనుమతులు లేకుండా ఇసుకను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని నిర్మల్ జిల్లా మైనింగ్ అధికారి క్రాంతి కుమార్ హెచ్చరించారు. సారంగాపూర్ మండలంలో స్వర్ణ వాగు అలుర్ గ్రామ శివారులోని వాగులో అక్రమ ఇసుక తవ్వకాలు చేస్తున్నారని సమాచారం అందడంతో మంగళవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా చేసే వ్యక్తుల పై, వాహన యజమానుల పై కేసులు పెట్టి జైలుకు పంపుతామన్నారు. ఆయన వెంట సారంగపూర్ ఎస్సై చంద్రమోహన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ముంతాజ్ ఉన్నారు.

## డి టి ఓ దుర్గాప్రసాద్, ఏం వి ఐ మహేందర్,ఎ ఎం వి ఐ ముర్తుజా అలీలను కలిసిన ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్

**నిర్మల్ మార్చి 12, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ డి టి ఓ దుర్గాప్రసాద్ ఎం వి ఐ మహేందర్ ఎ ఎం వి ఐ ముర్తుజా అలీని మంగళవారం కలిసిన ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ మాట్లాడుతూ: ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డి.టి.ఓ.ని శాలువాతో ఘనంగా సత్కరించి పూల గుచ్చం అందించారు నిర్మల్ జిల్లాకు డి.టి.ఓ.గా బాధ్యతలు తీసుకున్నందుకు చాలా సంతోషమని అన్నారు భవిష్యత్తులో ప్రజలు మీ సహకారం ప్రజల పైన ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో హర్షద్ సోఫీ మొహమ్మద్ వాహెద్ సోఫీ ఎండి ఇమ్రాన్ షేక్ ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులను పరిశీలించిన జడ్పీ సీఈవో గోవింద్

**సోన్, మార్చి 12 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని న్యూ వెల్మల్ గ్రామంలో మంగళవారం ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టిన ఉపాధి హామీ పనులను, నర్సరీ ని, డ్రైనేజీ, సిసి రోడ్డు పనులను జెడ్పిసిఈ ఓ గోవింద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో గోవింద్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో నర్సరీల పై నిర్లక్ష్యం చేయకుండా మొక్కలను పెంచాలని, డ్రైనేజీ వ్యవస్థను ఎప్పటికప్పుడు పూడికలు తీయించాలని, అలాగే డ్రైనేజీ పనులు, సీసీ రోడ్డు నిర్మాణాలు నాసిరకంగా కాకుండా నాణ్యతగా వేయాలని అన్నారు. నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని సూచించారు. అలాగే గంజాల్ గ్రామంలో ఎంపీడీవో సురేష్ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. సీసీ రోడ్లను నాణ్యతగా పోయాలని, నాసిరకంగా వేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మంజుల, ఏ ఈ, పంచాయతీ సెక్రటరీలు ఉన్నారు.





## మహిళలను గౌరవించాలి,మహిళాసాధికారతకు ప్రతిఒక్కరు కృషిచేయాలి - కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్

**నిర్మల్ ప్రతినిధి,మార్చి 12, సూర్య మేజర్ న్యూస్**



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల్లో జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వ ం వి ా ళ్ ల ం ద ి రి క ీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తున్నారని అన్నారు. దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ముఖ్యమైనదని, జిల్లా ఎస్పీ గా మహిళ ఉండటం గొప్ప విషయమని తెలిపారు. ఓటు హక్కు కల్పించిన తర్వాత మహిళల పురోగతి ప్రారంభం అయ్యిందని, మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలపై అందరూ కలిసికట్టుగా పోరాడాలని సూచించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలు వంద శాతం ఓటు హక్కును వినియోగించుకావాలని పిలుపునిచ్చారు. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందినట్లు అని అంబేద్కర్ మాటలను గుర్తుచేశారు. మహిళలను గౌరవించాలని, మహిళాసాధికారతకు ప్రతిఒక్కరు కృషిచేయాలనీ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహిళలతో కేకు ను కట్ చేయించారు. అనంతరం పోషణ పక్షం పోస్టర్ ను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ నెలలో ( ఎస్విఈఈపి )స్వీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు, మెహిందీ పోటీలలో గెలుపొందిన మహిళలను కలెక్టర్ సన్మానించి, బహుమతులు అందజేశారు.

అంతకుముందు వివిధ పాఠశాలల విద్యార్థినీలు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీ.ఆర్డీ.వో విజయలక్ష్మి, డీ.డబ్ల్యూ.వో రమేష్, సిపిఓ మల్లికార్జున్, ఎల్. డీ.ఎం చంద్రశేఖర్, సీ.డీ.పీ.వో లు, అధికారులు, మహిళా ప్రజా ప్రతినిధులు, మహిళలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు నేడు ఉన్నతమైన స్థానంలో ఉన్నారు.ప్రిన్సిపల్ యశోదర

**లక్షెటిపేట,మార్చి 12, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాటశాలలో చదువుకున్న ఎంతోమంది. ఉన్నతమైన స్థానాల్లో ఉన్నారు .విద్యార్థులు క్రమశిక్షణ ద్వారానే జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదుగుతారని జెండా వెంకటాపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపల్ యశోదర పేర్కొన్నారు. మండలం లోని జెండా వెంకటాపూర్ ప్రభుత్వ పాఠశాల వీడ్కోలు వేడుక సందడిగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని . జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తి భావాలతో మెలుగుతూ ఉన్నతమైన స్థానాలకు చేరుకొని, తల్లి, దండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఇదే ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఎంతోమంది వ్విద్యార్థులు నేడు ఉన్నతమైన స్థానాల్లో ఉన్నారన్నారు. విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించడం ద్వారా మంచి అవకాశాలు దక్కుతాయన్నారు. వీడ్కోలు వేడుకలో విద్యార్థులు రూపొందించిన సాంస్కృతిక నృత్యాలు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా సంస్కార్ పాఠశాల వార్షికోత్సవ సంబరాలు

**సోన్, మార్చి 12 సూర్య మేజర్ న్యూస్:**

సంస్కార్, బచ్పన్ పాఠశాల యొక్క వార్షికోత్సవ సంబరాలు మంగళవారం ఆర్కె కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ కార్యక్రమంలో గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అదితిగా డాక్టర్ సంతోష్ రాజ్, డాక్టర్ రంజిత హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన



డాక్టర్ సంతోష్ రాజ్ మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు అట పాటలలో కూడా ముందుండాలని, కాలి సమయంలో మొబైల్స్ తో ఆడకుండా ఫిజికల్ యాక్టివిటీస్ చేయాలని విద్యార్థులకు



సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యూకేజీ విద్యార్థులకు సర్టిఫికెట్ తో గ్రాడ్యుయేషన్ చేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. పోషకులు తమ పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు చూసి ఆనందోత్సాహంలో మునిగిపోయారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో కరస్పాండెంట్ అయ్యన్నగారి శ్రీధర్, ప్రిన్సిపల్ అయ్యన్నగారి రచన,అధ్యాయన్ని ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## బోథ్ ఫ్రెండ్స్ క్లబ్ నూతన భవన నిర్మాణనికి భూమిపూజ

బోథ్ మార్చ్ 12,సూర్య మేజర్ న్యూస్

బోథ్ ఫ్రెండ్స్ క్లబ్ నూతన భవన నిర్మాణనికి జెడ్పిటిసి నిధుల నుండి 10 లక్షల రూపాయలతో భూమి పూజ చేయడం జరిగింది.జెడ్పిటిసి.డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ కొన్ని దశాబ్దాల చరిత్ర కలిగిన ఫ్రెండ్ క్లబ్ భావన నిర్మాణానికి ఈరోజు భూమి పూజ చేయడం చాలా ఆనందంగా ఉంది అని చెప్పడం జరిగింది.అలాగే బోథ్ యువతకు విద్యావంతులు ఉద్యోగులకు ఫ్రెండ్స్ క్లబ్ ఒక వేదిక గా ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి కోఆప్షన్ సభ్యులు తహేర్ బిన్ సలాం,మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్ మండల బి. ఆర్. ఎస్ అధ్యక్షులు నారాయణరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఎలక రాజు,రఫి, సెకన్న,ఫ్రెండ్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి.రమేష్ బాబు, ఫ్రెండ్స్. క్లబ్ కార్యవర్గ సభ్యులు . డాక్టర్ ప్రసాద్, ఆప్కా కిషన్,పాల్గొన్నారు.



## పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



**నిర్మల్ మార్చి 12, సూర్య మేజర్ న్యూస్**

పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా విద్యాధికారి ఏ రవీందర్ రెడ్డి అన్నారు. మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోం పరీక్షల నిర్వహణ పై ఎం ఇ ఓ , సి ఎస్, డి ఓ , కస్టోడియన్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 8923 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని పేర్కొన్నారు. కావున 10 పరీక్షలలో ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకుండా నిర్వహణ చేయాలని సూచించారు.

## తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్‌ను కలిసిన నిర్మల్ పాత్రికేయులు



**నిర్మల్ మార్చి 12, సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాద్ బషీర్ బాగ్‌లో మంగళవారం తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డిని నిర్మల్ జిల్లా పాత్రికేయ యూనియన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య, సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ తదితరులు ఉన్నారు.

## పాడేమోసి అంతిమ వీడ్కోలు పలికిన నాయకులు

**రామకృష్ణాపూర్, మార్చి 12, సూర్య మేజర్ న్యూస్**

లక్కిరెడ్డి సంజీవరెడ్డి అలియాస్. ఆత్రం సంజీవ్ రామకృష్ణాపూర్ సిహెచ్ పి ఏఐటియుసి మాజీ ఫిట్ కార్యదర్శి సోమవారం అనారోగ్యంతో మరణించడంతో తోటి ఉద్యోగులు దిగ్భ్రాంతికి లోనయ్యారు ఆయన పార్థివ దేహానికి వందలాదిగా కార్మికులు యూనియన్ నాయకులు ప్రజాప్రతినిధులు విద్యానగర్ లో ఆయన నివాసానికి తరలివచ్చి శ్రద్ధాంజలి ఘటించారు, ఈ సందర్భంగా లక్కిరెడ్డి సంజీవరెడ్డి అంతిమయాత్ర సందర్భంగా ఘనంగా నివాళు లర్పించి పాడే మోసిన చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, ఏఐటిసి జనరల్ సెక్రెటరీ వాసిరెడ్డి సీతారామయ్య, బీఆర్ఎస్ పట్టణ ఇన్చార్జి గాండ్ల సమ్మయ్య, వివిధ పార్టీల నాయకులు యూనియన్ నాయకులు కౌన్సిలర్లు తదితరులు ఈ అంతిమయాత్రలో పాల్గొన్నారు.



## మున్సిపాలిటీలలో పన్నుల వసూలు త్వరిత గతిన పూర్తి చేయాలి

### - అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**నిర్మల్ ప్రతినిధి మార్చి 12, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో పన్నుల వసూలు త్వరిత గతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ అధికారుల సమావేశంలో మాట్లాడారు. నిర్మల్,ఖానాపూర్,భైంసా మున్సిపాలిటీలలో పన్నుల బకాయిలు పేరుకుపోయాయని మాట్లాడారు. బకాయిలు ఉన్న పన్నులు కట్టని వారికి నోటీసులు జారీ చేయాలని తెలిపారు. నోటీసులకు స్పందించని వారి ఆస్తులు జప్తు చేయడానికి వెనకాడద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పన్నుల వసూలులో అలసత్వం వహించిన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీచేస్తామని తెలిపారు. విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో నిర్మల్ మున్సిపల్ కమిషనర్ రాజు, భైంసా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ రావు, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ మనోహార్ లు ఆర్.ఐ లు, బిల్ కలెక్టర్ లు ఇతర అధికారులు, పాల్గొన్నారు.

## చాకచక్యంగా 24 గంటల్లోపు దేవాలయాల్లో హుండీ దొంగను పట్టుకున్న పోలీసులు

**రామకృష్ణాపూర్, మార్చి 12, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి శివాలయం ,మహంకాళి టెంపుల్ ,వెంకటేశ్వర టెంపుల్ లో చోరీకి సంబంధించిన కేసులో మహంకాళి టెంపుల్ కమిటీ అధ్యక్షులు గిర్నాల రాజ బద్రి ఫిర్యాదితో బెల్లంపల్లి ఎ సి పి రవికుమార్ ఆధ్వర్యంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి ఆదేశాలనుసారం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి స్థానిక ఎస్సై రాజశేఖర్, టీం సభ్యులు చాకచక్యంగా నిందితుని 24 గంటల్లోపు గుర్తించి స్థానిక రవీంద్రఖని రైల్వే స్టేషన్ వద్ద పట్టుకోవడం జరిగింది, ప్రతిరోజు మాదిరిగానే దేవస్థానం అయ్యగారు పూజ చేయుటకు సోమవారం ఉదయం గుడికి వెళ్ళగా గుడి ముందు గల హుండీ తాళం పగలగొట్టి అందులో డబ్బులు ఎవరో దొంగలించకపోయినారని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది, స్థానిక ఎస్ఐ జి. రాజశేఖర్ టీం సిసి ఫుటేజ్ ఆధారంగా దొంగను గుర్తించి 24 గంటల్లోపు నిందితుడు కంది రవి 55 వృత్తి సింగరేణి ఉద్యోగి ఓసిపి కైరుగుడా, గాంధీ నగర్ భూపాల్ పల్లి నివాసి, దొంగను పట్టుకొని రిమాండ్ తరలించడం జరిగిందని ఎస్సై రాజశేఖర్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.




## విజయ సంకల్పయాత్రకు తరలిన కమలనాథులు




**మందమర్రి టౌన్, మార్చి 12, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక లోక్ సభ స్థానాల్లో భాజపా గెలుపే లక్ష్యంగా హైదరాబాద్ లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షుల విజయ సంకల్పయాత్రకు మందమర్రి మండలం, క్యాతనపల్లి మున్సిపాలిటీలకు చెందిన భాజపా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా కమలనాథులు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మూడోసారి విజయ దిశగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని భాజపా పార్టీ విజయం సాధించి, కేంద్రంలో మరోసారి అధికారాన్ని కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సభలో ఎన్నికల్లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బిజెపి గెలుపు దిశగా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారని తెలిపారు. యాత్రకు తరలిన వారిలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి, క్యాతనపల్లి పట్టణ అధ్యక్షుడు వేముల అశోక్, సీనియర్ నాయకులు ఆరుముళ్ళ పోశం, దండు రాజేందర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు తరలి వెళ్లారు.

## విశ్వకర్మ యోజనతో చేతివృత్తులకు మహర్దశ- బిజెపి నేత దుర్గం అశోక్

**మందమర్రి టౌన్, మార్చి 12, సూర్య మేజర్ న్యూస్.**

విశ్వకర్మ, యోజన పథకంతో విశ్వబ్రాహ్మణులు తదితర కుల వృత్తుల వారు ఆర్థికంగా స్థిరపడేందుకు ప్రధాని నరేంద్ర మోడీ తీసుకువచ్చిన విశ్వకర్మ యోజన పథకంతో రెండు లక్షల వరకు రుణం పొందవచ్చని బిజెపి నాయకుడు దుర్గం అశోక్ తెలిపారు. సోమవారం భాజపా పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి అధ్యక్షతన పట్టణంలోని బిఎంఎస్ కార్యాలయంలో నిర్వహించిన ఓబిసి సామాజిక సమ్మేళన సమావేశానికి ముఖ్య అతిథిగా దుర్గం అశోక్ హాజరై మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలోని బీసి లకు సమగ్రాభివృద్ధి కొరకు ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. కులవృత్తులు చేసుకునే వారు వృత్తి పరంగా నైపుణ్యం పొందేందుకు వారికి శిక్షణ అందించి, తదుపరి పనిముట్ల కొనుగోలుకు 15వేల రూపాయల ఆర్థిక సహాయం సైతం అందజేశారని, ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని చేతివృత్తుల కార్మిక సోదరులను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ చెన్నూరు నియోజకవర్గ కన్వీనర్ అక్కల రమేష్, సీనియర్ నాయకులు డివి దీక్షితులు, స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు కటుకోజ్వల వేణు, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కస్తూరి నరసింహ చారి, ముతోజు రాజు, గొల్లపల్లి బ్రహ్మచారి, కిష్టోజి నరేష్, ఆబ్బోజు అంజయ్య, రమణ చారి, రజక సంఘం అధ్యక్షులు పెనుగొండ సమ్మయ్య, బిజెపి పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విలేకరులపై దాడులు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం

### - ఖండించిన మందమర్రి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు

**మందమర్రి టౌన్, మార్చి 12, సూర్య మేజర్ న్యూస్.**



ప్రజా సమస్యలను వెలికితీస్తూ, సమాజాన్ని చైతన్య పరుస్తున్న విలేకరులపై దాడులు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతమని మందమర్రి ప్రెస్ క్లబ్ సభ్యులు ఖండించారు. చెన్నూరు ప్రజాజ్యోతి దినపత్రిక రిపోర్టర్ వెంకటేష్ పై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచినటువంటి సంఘటనను మందమర్రి ప్రెస్ క్లబ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చందు, ప్రధాన కార్యదర్శి గాండ్ల సంజీవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సలాముద్దీన్ లు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సమాజంలో విలేకరులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటివని ఆవేదన వ్యక్తం చేశారు. విలేకరిపై దాడిని ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు ఖండించాలని పిలుపునిచ్చారు. దుండగులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని, కారకులు ఎంతటి వారైనా వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వార్త కథనాలలో ఏదైనా అభ్యంతరం ఉంటే పత్రిక యాజమాన్యాలకు ఫిర్యాదు చేయాలి కానీ పాశవికంగా దాడి చేసి, తీవ్రంగా గాయపరచడం ఏమిటని మండిపడ్డారు. పాత్రికేయుడు వెంకటేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, పత్రిక స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా, రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ అరికట్టాలని డిమాండ్ చేశారు.

## మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సాంస్కృతిక కార్యక్రమాలు



**మందమర్రి టౌన్, మార్చి 12, సూర్య మేజర్ న్యూస్.**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మందమర్రి ఏరియా లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ సవిత మనోహార్ ఆధ్వర్యంలో లేడీస్ క్లబ్ మహిళలు సామూహికంగా స్థానిక ఎల్లందు క్లబ్‌లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ శ్రీవాణి, ట్రెజరర్ కవిత, కమిటీ మెంబర్స్ సుజాత, ఊర్మిళ, సుప్రియ, లేడీస్ క్లబ్ మెంబర్స్ పాల్గొన్నారు.

## రక్షణ సూత్రాలు పాటిస్తూ, ఉత్పత్తిపై దృష్టి సారించాలి..జీఎం మనోహర్

**మందమర్రి టౌన్, మార్చి 12, సూర్య మేజర్ న్యూస్.**

ప్రతి ఉద్యోగి ఎల్లవేళలా రక్షణ సూత్రాలు పాటిస్తూ, ఉత్పత్తిపై దృష్టి సారించాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ అన్నారు. సింగరేణి ఏరియాలోని కాసీపేట 1ఏ గనిని ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గనిలోని 81 డిప్ డెవలప్మెంట్ డిస్ట్రిక్ నుసందర్శించి, అక్కడ జరుగుతున్న పని విధానాన్ని స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి అంకితభావంతో పనిచేస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేకే గ్రూప్ ఏజెంట్ రాందాసు, గని మేనేజర్ అల్లావుద్దీన్, గని అధికారులు తదితరులు పాల్గొన్నారు.

